VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ నవంబర్ 12 మంగళవారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 110

ఫోన్ ట్యాపింగ్‌లో

## కీలక పరిణామం

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తికి నోటీసులు

2లో



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



2లో

## సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణం

ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు

## కొనుగోళ్లలో కాంగ్రెస్ తీరు రైతులకు శాపం

పంటలు బాగా పండిన అమ్ముకోలేని స్థితి

అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా : హరీశ్‌రావు



2లో



# తెలంగాణ ఏమీ కోల్పోలేదు

ఓ నలుగురి ఉద్యోగాలు మాత్రమే పోయాయి

కెసిఆర్ వ్యాఖ్యలపై సిఎం రేవంత్ సెటైర్లు

ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత



హైదరాబాద్: గత ప్రభుత్వ పెద్దలు నిరుద్యోగుల గురించి ఎప్పుడూ ఆలోచించ లేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఏమీ కలో÷–పోలేదని, ఓ కుటుంబంలో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఖైరతాబాద్‌లో ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు గతంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ బాట పట్టారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ పోరాట నేపథ్యమే ఉద్యోగాలని అన్నారు. సొంత రాష్ట్రంలో జాబ్ నోటిఫికేషన్లు వస్తాయని వారు ఆశించారన్నారు. కానీ గత పదేళ్లలో నిరుద్యోగులను దగా చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 50 వేల ఉద్యోగ నియామకపత్రాలు అందించామన్నారు. నియామకాల పక్రియ త్వరగా చేపట్టేలా పర్యవేక్షించామని వివరించారు. నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించడం నాకు సంతృప్తిని ఇస్తుందని అంటూ.. గత పాలకులు వాళ్ల ఉద్యోగాల గురించి మాత్రమే ఆలోచించారని మండిపడ్డారు. వారే తెలంగాణ ఎంతోకోల్పోయిందని అంటున్నారని మండిపడ్డారు. కొందరు డ్రగ్స్ తీసుకుంటూ దొరికినా మమ్మల్ని పట్టుకోవద్దని దబాయిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి ఇలాంటి దగుల్బాజీ పనులు చేస్తే ఎలా అన్నారు. ఫామ్‌హౌస్‌లో కొందరు మద్యం తాగి దీపావళి చేసుకుంటున్నారు. 10

మిగతా 2లో

# హుటాహుటిన ఢిల్లీకి బయల్దేరిన కేటీఆర్



**హైదరాబాద్:** ఢిలీకి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, అతని బృందంతో సోమవారం బయలుదేరారు. కంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను కేటీఆర్ కలవనున్నారు. అమృత్ టెండర్ల విషయంలో కేంద్రమంత్రికి కేటీఆర్ ఫిర్యాదు చేయనున్నారు. అమృత్ టెండర్ల విషయంలో అవకతవకలు జరిగాయని సృజన్ రెడ్డిపై కేటీఆర్ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. రూ. 8,888 కోట్ల విలువైన టెండర్లను అక్రమంగా కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి బామ్మర్ది సృజన్ రెడ్డికి టెండర్లు ఇచ్చారని బీఆర్‌ఎస్ ఆరోపణలు చేస్తోంది. అమృత్ టెండర్లపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని కేటీఆర్ కోరుతున్నారు. కాగా.. తెలంగాణ రాష్ట్రంలో అమృత్ పథకం టెండర్లపై విచారణ జరిపి అక్రమాలు వెలికి తీయాలంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, టోచన్ సాహులకు ఆయన శుక్రవారం లేఖ రాశారు. దీనిపై విచారణ చేసి నిజనిజాలు నిగ్గుతేల్చాలని లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడే అవినీతిలో కేంద్రానికీ వాటా ఉందని నమ్మాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రులకు లేఖ రాసిన విషయాన్ని ఆయన ట్విటర్ వేదికగా తెలియజేశారు.



కలెక్టర్ తదితరులపై గ్రామస్థుల దాడి

వికారాబాద్: జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్‌పై దాడి జరిగింది. కలెక్టర్ తోపాటు పలువురు అధికారులను రాళ్లతో తరిమికొట్టారు. ఈ ఘటన దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామంలో జరిగింది. ఫార్మా కంపెనీపై అభిప్రాయ సేకరణకు కలెక్టర్ ప్రతిక్ జైన్,కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పలువురు అధికారులు వెళ్లారు. ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వాలంటూ రైతులను, గ్రామస్తులను కలెక్టర్, అధికారులు కోరారు. తాము భూములు ఇవ్వమంటూ ఒక్కసారిగా కలెక్టర్, అధికారులపై గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు. దీంతో అక్కడి నుంచి వెళ్ళిపోతున్న కలెక్టర్, అధికారుల

వాహనాలను వెంబడించి రాళ్లు, కర్రలతో దాడికి యత్నించారు. ఈ దాడిలో అధికారుల పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్

# ఉద్రిక్తంగా ఫార్మా భూసేకరణ

గా మారింది. ఈ క్రమంలోలగ్గిచర్లలో ఫార్మా విలేజ్‌పై అభిప్రాయ సేకరణ తీవ్ర ఉద్రిక్తంగా మారింది. కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై మహిళా రైతు చేయిచేసుకుంది. వెనుక నుంచి కలెక్టర్ భుజంపై కొట్టడం కలకలం రేపింది. ఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా రైతులు ఆందోళనకు దిగారు. కలెక్టర్, అధికారుల కార్లపై రాళ్లు రువ్వారు. రైతుల దాడిలో మూడు వాహనాలు ధ్వంసమయ్యాయి. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని లగ్గిచర్ల, పోలేపల్లి, హీకంపేట మూడు గ్రామాల్లో ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేసేందుకు మూడు వేల ఎకరాల సేకరణ కోసం అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చాలా మంది రైతులు భూములను స్వచ్ఛంధంగా ఇచ్చేశారు. అయితే లగ్గిచర్ల గ్రామంలో ముందుగా ప్రజాభిప్రాయసేకణ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. గ్రామానికి రెండు కిలో మీటర్ల దూరంలో తాత్కాలిక సభను నిర్వహించేందుకు అధికారులు యత్నించారు. అయితే గ్రామానికి దూరంగా ఉండటం వల్ల రైతులు, గ్రామస్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవెన్యూ అధికారులు, పోలీసులు గ్రామానికి వచ్చి ప్రజాభిప్రాయ సేకరణకు ప్రయత్నించారు. ఇంతలోనే ఆందోళన మొదలైంది. ఈ క్రమంలో ఓ మహిళ.. కలెక్టర్ ప్రతీక్ జైన్ వెనుక నుంచి వచ్చి భుజంపై కొట్టింది. దీంతో ఆయన ముందుకు తూలారు. ఈ క్రమంలో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గ్రామస్థులకు, అధికారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. గ్రామస్థులు తమ ఆందోళనను తీవ్ర తరం చేశారు. అధికారులకు సంబంధించిన మూడు కార్లను ధ్వంసం చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు జిల్లా కలెక్టర్‌ను గ్రామస్థుల బారి నుంచి రక్షించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ప్రస్తుతం ఉద్రిక్తత కొనసాగుతోంది.

# తెలంగాణలో 13మంది ఐఏఎస్‌ల బదిలీ

జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఇలంబరితి

బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఇ.శ్రీధర్

పర్యాటక శాఖకు స్మితా సబర్వాల్



**హైదరాబాద్:** తెలంగాణలో 13 మంది ఐఏఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఇలంబరితిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఇ.శ్రీధర్‌ను నియమిస్తూనే....దేవాదాయ శాఖ కమిషనర్‌గా ఇ. శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు

అప్పగించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పర్యాటకం, సాంస్కృతిక, యువజన సర్వీసులు కార్యదర్శిగా స్మిత సబర్వాల్‌ను నియమించారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో స్మిత సబర్వాల్ కొనసాగనున్నారు. మహిళ, శిశు సంక్షేమం, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా అనిత రామచంద్రన్, రవాణాశాఖ కమిషనర్‌గా కె. సురేంద్ర మోహన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా సీహెచ్ హరికిరణ్, ట్రాన్స్ కో సీఎండీగా డి. కృష్ణ భాస్కర్

నియమిస్తూనే డిప్యూటీ సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో కృష్ణభాస్కర్ కొనసాగనున్నారు. ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవోగా శివశంకర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి డైరెక్టర్‌గా

సృజన, ఇంటర్ బోర్డు కార్యదర్శిగా ఎస్. కృష్ణ ఆదిత్యలు నియమితులయ్యారు.



## లారీ కింద ఇరుకున్న మహిళ గమనించి రక్షించిన మంత్రి బండి సంజయ్



**కరీంనగర్:**కేంద్రమంత్రి బండి సంజయ్ మానవత్వం చాటుకున్నారు. లారీ కింద ఇరుక్కున్న మహిళకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సాయం చేయడంతోపాటు.. వైద్య ఖర్చులు ఇస్తానని హామీనిచ్చారు.. అటుగా వెళ్తున్న బండి సంజయ్.. లారీ కింద చిక్కుకున్న మహిళను చూసి చలించిపోయారు. వెంటనే కాన్వాయ్ ను ఆపి.. అటువైపు వెళ్తున్న లారీలను ఆపి జాకీలు తెప్పించి మహిళను రక్షించారు. హుజురాబాద్ మండలం సింగపూర్ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.. మానకొండూరు మండలం ఖెల్లద గ్రామానికి చెందిన దివ్యశ్రీ అనే మహిళ లారీ కింద చిక్కుకుంది.. కేకలు వేయడంతో హుజూరాబాద్ సమీపంలోని సింగాపూర్ శివారులో కొద్దిదూరం వెళ్లాక లారీని ఆపేశాడు డ్రైవర్.. అయితే.. లారీ టైర్ కింద జుట్టు ఇరుక్కోవడంతో ఆ మహిళ సాయం కోసం ఆర్తనాదాలు చేసింది.. ఈ క్రమంలో అటుగా ములుగు వెళ్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్.. మహిళను చూసి ఘటన స్థలం వద్ద ఆగారు.

# తెలంగాణ ఏమీ కోల్పోలేదు

నెలల్లో ఏం కోల్పోయిందో ప్రజలు తెలుసుకున్నారని ఒక పెద్దాయన అంటున్నారు. తెలంగాణ ఏం కోల్పోలేదు.. పెద్దాయన ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారు. చిచ్చుబుడ్లకు బదులు సారా బుడ్లతో కొందరు దీపావళి చేసుకున్నారు.

గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్ ఒక్కటైనా కట్టిందా? అలాంటి స్కూల్ నిర్మించలేదు కానీ.. ఆయన మాత్రం 10 ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకున్నారు. 2011లో రాష్ట్రంలో చివరిసారిగా గ్రూప్-1 పరీక్ష నిర్వహించారు. సుమారు 13 ఏళ్ల పాటు నిర్వహించలేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా పట్టుబట్టి గ్రూప్-1 పరీక్షలు నిర్వహించాను. త్వరలో నియామక పత్రాలు అందజేస్తాను. అసెంబ్లీకి వచ్చి సమస్యలపై చర్చించడం ప్రతిపక్ష నేత బాధ్యత. ఆయన అసెంబ్లీకి రావాలని మేం అడుక్కోవాల్సిన పరిస్థితి ఉందని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి ఇవాళ బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏం కోల్పోయిందో ప్రజలు గుర్తించాని అన్నారు. ఇకపోతే..నెలకొక సారి అయినా ఉన్నత ఉద్యోగంలో ఉన్నవాళ్లు స్వంత ఊర్లకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వెనుకబడ్డ వారి సమస్యలు అడిగి తెలుసుకోండని.. స్ఫూర్తి కలిగించండన్నారు. 'లీడర్ అంటే లీడ్ చేసే వాడు. కానీ గృహ ప్రవేశాలు అంటూ దావత్ లు చేసుకుంటున్నామని బయటకు చెప్తున్నారు. పోలీస్, రవాణా శాఖ వాళ్ళకి సూచిస్తున్న..నిన్న ఒక పెద్దయన చాలాకాలం తర్వాత బయటకి వచ్చి, జనం నష్ట పోయారు అంటాడు. నష్ట పోయింది మీ 4 నలుగురుకి ఉద్యోగం పోయింది అది మాత్రమే నష్టం. కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకం వినియోగించుకుని మహిళలు బస్సులు ఎక్కుతున్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 10 లక్షలు వినియోగించుకుంటూ వైద్యం




చేసుకుంటున్నారు.' అని సీఎం వ్యాఖ్యానించారు. 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు.

500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణాను అడ్డుకోవడం లో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది. గ్రూప్ 1 పరీక్షలను 12 ఏళ్లుగా నిర్వహించలేదు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 563 మందికి నోటిఫికేషన్ ఇచ్చాం అన్నారు.బడి దొంగలను చూశాం.. కానీ అసెంబ్లీకి రాని వారిని చూడలేదు. రెండవ సారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండవ విడత జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తాం.' అని సీఎం తెలిపారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణా ను అడ్డుకోవడంలో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది.

## సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణం



**న్యూఢిల్లీ:** భారతదేశ 51వ ప్రధాన న్యాయమూర్తిగాజస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జస్టిస్ సంజీవ్ ఖన్నాతో.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ప్రమాణ స్వీకారం చేయించారు.. సీజేఐగా జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ముగిసింది. దీంతో జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తర్వాత దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణం చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ తదితరులు పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరిస్తున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా.. వచ్చే ఏడాది 2025 మే 13 వరకు సీజేఐగా కొనసాగుతారు. 2019 జనవరి నుంచి సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సంజీవ్ ఖన్నాఈ ఆరేళ్ల కాలంలో 117 తీర్పులు రాశారు. 456 తీర్పుల్లో సభ్యుడిగా భాగస్వాములయ్యారు. ఈవీఎంల నిబద్ధతను సమర్థిస్తూ కీలకమైన తీర్పు వెలువరించారు. ఎన్నికల బాండ్ల పథకం రద్దు, అధికరణం 370 రద్దును సమర్థిస్తూ తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. జనవరి 18, 2019న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ ఖన్నా ఆరు నెలల పదవీకాలం తర్వాత మే 13,

2025న పదవీ విరమణ చేయనున్నారు. ఏ హైకోర్టుకైనా ప్రధాన న్యాయమూర్తి కాకముందే సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందిన అతికొద్ది మంది న్యాయమూర్తులలో ఆయన ఒకరు. ఢిల్లీ యూనివర్సిటీలో న్యాయవిద్యను అభ్యసించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. 1983లో దిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. ట్యాక్సేషన్, ఆర్బిట్రేషన్, కమర్షియల్, కంపెనీ లా కేసులు వాదించారు. 2005 జూన్ 25న ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2006 ఫిబ్రవరి 20న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అంతేకాకుండా.. ఆదాయపు పన్ను శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సెల్‌గా, క్రిమినల్ కేసుల్లో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, అమికస్ క్యూరీగా.. పలు విభాగాల్లో కీలక సేవలను అందించారు.

# కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడంలో మైనార్టీలే కీలకం

**హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో మైనారిటీలు కీలక పాత్ర పోషించారని, హిందూ, ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మీరంతా అండగా ఉంటే విద్య, వైద్యం, ఉపాధి విషయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామని అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలు జరిగాయి... ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉన్నవి రెండే పరివార్లు అని, ఒకటి మోదీ పరివార్, రెండోది గాంధీ పరివార్ అని అన్నారు. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు మోదీ పరివార్ పనిచేస్తోందని, దేశ సమైక్యతకు గాంధీ పరివార్ కృషి చేస్తోందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ ప్రజలకు మెరుగైన విద్య అందించేందుకు ఆనాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ముస్లింలను మేము ఓటర్లుగా చూడటంలేదని, సోదరులుగా, కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మైనారిటీని కూడా ఎమ్మెల్యేగా గెలిపించుకోలేదని, అందుకే మైనారిటీ మంత్రి ఇచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. కానీ షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారులుగా చేసామని, అమీర్ అలీ ఖాన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చామని, కార్పొరేషన్ పదవులు ఇచ్చామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరువాత ఇప్పటి వరకు సీఎంవోలో మైనారిటీ అధికారిని నియమించలేదని, మన ప్రభుత్వంలో సీఎంవోలో ఒక మైనారిటీ అధికారిని నియమించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో మైనారిటీలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందన్నారు. మోదీ పరివార్‌తో ఉండాలో.. గాంధీ పరివార్‌తో ఉండాలో మీరే నిర్ణయించుకోండన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనారిటీలు కృషి చేయాలని పిలుపిచ్చారు. దేశంలో కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, మహారాష్ట్రలో మహావికాస్ అగాడి కూటమిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. దేశంలో మోదీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిగా చూసే వరకు విశ్రమించొద్దని సీఎం రేవంత్ రెడ్డి పిలుపిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుందని సీఎం

రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో వైఎస్సార్ ప్రభుత్వం 4శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని అన్నారు. వాటిని తొలగించేందుకు బీజేపీ కుట్ర పన్నిందని ఆరోపించారు.మోదీ వర్గం గెలిస్తే మైనార్టీలకు రక్షణ ఉండదని అన్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న మహారాష్ట్ర, జార్ఖండ్?లో ఉన్న స్నేహితులకు, బంధువులకు కాంగ్రెస్‌ను గెలిపించాలని చెప్పాలని కోరారు. మోసాల బజారులో ప్రేమ దుకాణం తెరిచేందుకే రాహుల్ గాంధీ కన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేశారని చెప్పారు. ఈ సందర్భంగా చార్మినార్ వద్ద జాతీయ జెండా ఎగురవేసి, హిందూ, ముస్లిం భాయి భాయి అని చాటారని చెప్పారు. అప్పుడు మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ కూడా సద్భావన యాత్ర సందర్భంగా చార్మినార్ వద్ద జెండా ఎగరవేశారని గుర్తు చేశారు. గాంధీ కుటుంబం భారతదేశంలోని అన్ని వర్గాలను కలుపుకొని పోతుందని అన్నారు. ప్రాంతీయ పార్టీల ముసుగులో షేర్వానీ వేసుకొని మీ మధ్య కూర్చొని బిర్యానీ తిన్నవాళ్లను నమ్మొద్దంటూ పరోక్షంగా కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ఇక్కడ గెలిచిన వాళ్లు ఢిల్లీ వెళ్లి మోదీకి మద్దతు ఇస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం మహారాష్ట్ర, జార్ఖండ్‌లో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాలు గెలువాలని అన్నారు.

## కొనుగోళ్లలో కాంగ్రెస్ తీరు రైతులకు శాపం



హైదరాబాద్: రాష్ట్రంలో పంటలను మద్దతు ధరలకు అమ్ముకోలేని స్థితి నెలకొందని, కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో రైతులకు శాపంగా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా మండిపడ్డారు. అకాల వర్షాలతో దిగుబడి తగ్గి ఇప్పటికే నష్టపోయిన పత్తి రైతులకు, కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం శాపంగా మారడం శోచనీయమన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కనీస మద్దతు ధరకు కూడా అమ్ముకోలేని దుస్థితికి తెలంగాణ రైతాంగాన్ని చేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, మిల్లుల యాజమాన్యాలు ప్రకటిస్తే సమస్యకు పరిష్కారం చూపే కనీస ప్రయత్నం చేయకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.

పత్తి రైతులు రోడ్లెక్కి లబోదిబోమంటుంటే అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా.. లేనట్లా అని ప్రశ్నించారు. రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అలసత్వం, సమన్వయ లోపంతో పత్తి రైతులు చిత్తవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఫోటోలకు ఫోజులిచ్చిన మంత్రులు ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. పంట చేతికి వచ్చిన ఈ సమయంలో రైతుల జీవితాలతో చెలగాటమాడటం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్లుల వద్దకు చేరిన పత్తి లారీల లోడ్లతో రైతులు ఎన్ని రోజులు ఎదురుచూడాలన్నారు. పక్క రాష్ట్రాల ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనడానికి సమయం ఉన్న ముఖ్యమంత్రి, మంత్రులకు రైతుల సమస్యలు పట్టించుకునే సమయం లేదా అని అడిగారు. తేమ శాతం సడలింపు, కొత్త నిబంధనల విషయమై ఢిల్లీకి వెళ్లి సీసీఐ అధికారులకు విజ్ఞప్తి చేసే తీరిక లేదా అని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మొద్దునిద్ర వీడి తేమ శాతం సహా ఇతర నిబంధనల విషయంలో కేంద్రంపై, ఒత్తిడి తేవాలని, అన్ని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు జరిగేలా చూడాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అంటూ హరీష్‌రావు ఎక్స్‌లో పోస్టు చేశారు.

## సీఎం రేవంత్ అవగాహనా రాహిత్యం



హైదరాబాద్: పాలమూరు జిల్లాను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారనడం సీఎం రేవంత్ రెడ్డి అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ వందల కేసులు వేసినా కుట్రలను చేధించి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని 90 శాతం పనులు పూర్తి చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రిదని చెప్పారు. కేవలం రూ.200 కోట్లు ఇస్తే ఎత్తిపోతల పథకంలో ఎలక్ట్రికల్ పనులు ముందుకు సాగుతాయన్నారు. పాలమూరు బిడ్డగా చెప్పుకుంటున్న ముఖ్యమంత్రికి కనీసం రూ.200 కోట్లు ఇచ్చే తీరిక లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 339 రోజులు గడుస్తున్నా పాలమూరు బిడ్డకు ఈ ప్రాంత ప్రాజెక్టుల మీద అర్ధగంట సమీక్ష చేసే తీరిక లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వట్టెం పంప్ హౌస్ నీట మునిగితే ప్రాజెక్టుల పరిశీలన పేరుతో పర్యటన పెట్టుకున్న కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఆ పంప్ హౌస్ వైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. కనీసం సమీక్ష చేయలేదని వెల్లడించారు. కృష్ణా నీళ్లు సముద్రం పాలవుతుంటే కళ్లప్పగించి చూస్తున్నారని, మీది నిర్లక్ష్యమా.. కేసీఆర్‌ది నిర్లక్ష్యమా.. అని ప్రశ్నించారు. కేవలం 40 నుంచి 50 రోజులు పనిచేస్తే పాలమూరు ఎత్తిపోతల కింద నిర్మించిన రిజర్వాయర్లలో నీళ్లు నింపుకునే అవకాశం ఉందని, అయినా 11 నెలలుగా ప్రభుత్వం పనులను గాలికి వదిలేసిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు మళ్లొచ్చే వానాకాలం వరకు సాగునీళ్లను కోల్పోయినట్లేనని చెప్పారు. గత 11 నెలల్లో సీఎం రేవంత్ 26 సార్లు ఢిల్లీకి, పలుమార్లు పక్క రాష్ట్రాలకు, మూడు సార్లు విదేశాలకు వెళ్లే తీరిక దొరికింది కానీ పాలమూరు ప్రాజెక్టుల గురించి చర్చించే సమయం లేదా అని ప్రశ్నించారు. మహరాష్ట్ర, కేరళ, యూపీ, ఝార?ండ్ రాష్ట్రాలలో ఎన్నికల ప్రచారానికి తిరగడానికే సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు. ఇక పాలన మీద, ప్రజల సమస్యల మీద స్పందించే సమయం ఎక్కడ ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు ఏం ఒరగబెట్టారని కాళ్లలో కట్టెలు పెట్టొద్దు, అభివృద్ధికి అడ్డుపడితే మట్టి మనుషుల చెమటలో కొట్టుకుపోతారు అంటూ భారీ డైలాగులు కొడుతున్నారని మండిపడ్డారు.

# వ్యవసాయానికి సీఎం చంద్రబాబు పెద్దపీట

### రైతుల కుటుంబాల్లో సంతోషం నింపుతున్న సీఎం

### వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి: అమరావతి: స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో వ్యవసాయ రంగానికి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తూ దూసుకెళ్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. రైతు కుటుంబాల్లో సంతోషం నింపాలని ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి చెప్పారు. అందుకు నిర్దిష్ట ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అచ్చెన్న తెలిపారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంత్రి అచ్చెన్న ప్రసగించారు. ముందుగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రూ.2.94 లక్షల కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అందులో భాగంగా రూ.43,402.33 కోట్లతో వ్యవసాయ బడ్జెట్‌ను కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. "ప్రముఖ కవి గుర్రం జాషువా రైతు గురించి రాసిన పద్యంతో వ్యవసాయ బడ్జెట్ ప్రారంభించడం సముచితంగా భావిస్తున్నా. రైతుల పరిస్థితి మారాలని, రైతే రాజు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షిస్తున్నారు. ఆరుగాలం ఇంటిల్లిపాదీ శ్రమించి ప్రపంచానికి అన్నం పెట్టే రైతన్నకు మనసా, వాచా, కర్మనా శిరస్సు వంచి పాదాభివందనం తెలియజేస్తున్నా. అంధకారం అనే అగాధంలో పడిపోతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నడిపించేందుకు దార్శనీకత కలిగిన నాయకుడు కావాలనే ప్రజలు చంద్రబాబును గెలిపించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వ్యవసాయం వెన్నెముక లాంటిది. ఏపీలో వ్యవసాయం, అనుబంధ రంగాలపై 62 శాతం మంది ప్రజలు ఆధారపడ్డారు. గత ఐదేళ్లపాటు భూసార పరీక్షలను వైసీపీ ప్రభుత్వం విస్మరించింది. కనీసం వారు రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందించలేదు. వైసీపీ హయాంలో రబీ కాలంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వలేదు. రైతులకు అండగా నిలవాల్సిన సమయంలో బాధ్యతను గాలికి వదిలేశారు. గతేడాది కరవు ప్రాంతాల్లో పంటల బీమా అందించాలనే విచక్షణను వైసీపీ మరిచింది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రైతు అభ్యున్నతే లక్ష్యంగా భావించింది. అందుకే వ్యవసాయ రంగానికి సంబంధించి అనేక చర్యలు చేపట్టింది. భూసార పరీక్షా పత్రాల జారీ, పొలం పిలుస్తోంది వంటి కార్యక్రమాలు చేపట్టాం. వ్యవసాయంలో డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన, శిక్షణ కల్పిస్తున్నాం. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశాం. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షాలు బాగా కురిసి పంటలు దెబ్బతిన్నాయి. పంట నష్టపోయిన రైతులకు పెట్టుబడి రాయితీ సాయం పెంచాం. ఆ రైతులకు నెల రోజుల్లోనే నగదు చెల్లించేందుకు కంటి మీద కునుకు లేకుండా పని చేశాం" అని తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో కీలక పరిణామం



**హైదరాబాద్:**ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన పరిణామం చోటు చేసుకుంది. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు నోటీసులు జారీ అయ్యాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు అధికారులే జైలుకు వెళ్లగా.. ఇప్పుడు నేతల వంతు వచ్చింది. తాజాగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు ఈ కేసులో పోలీసు ఉన్నతాధికారులు సమన్లు జారీ చేశారు జూబ్లీహిల్స్‌లోని పోలీస్ స్టేషన్‌కు

రావాలంటూ నోటీసులు ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యేకు నోటీసులు జారీ అవడంతో రాజకీయవర్గాల్లో సంచలనం రేకెత్తుతోంది. మొదటిసారిగా ఫోన్ ట్యాపింగ్ కేసులో రాజకీయ నాయకుడికి నోటీసులు జారీ కావడంతో..ఉత్కంఠ నెలకొంది. తదుపరి నోటీసులు అందుకునేది ఎవరా అనే సందేహాలు వ్యక్తమవు తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రమేయం ఉన్నట్లు విచారణలో పోలీసులు గుర్తించారు. తన ప్రత్యర్థుల ఫోన్లు ట్యాప్ చేసి నిఘా ఉంచినట్లు నిర్ధారించారు. ఈ నేపథ్యంలోనే.. ఆయనకు నోటీసులు జారీ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసులో ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులు అరెస్ట్ అవగా.. రాజకీయ నాయకులు కూడా అరెస్ట్ అవుతారంటూ కాంగ్రెస్ నేతలు ప్రకటిస్తూ వస్తున్నారు. ఇలాంటి తరుణంలో.. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తికి నోటీసులు జారీ చేయడంపై మరింత ఉత్కంఠగా మారింది. ఇప్పటి వరకు అధికారులు.. ఇక నుంచి రాజకీయ నేతల వరుస వచ్చిందనే టాక్ నడుస్తోంది. ఎవరెవరికి ఈ కేసులో ప్రమేయం ఉందోననే ఆసక్తి ప్రజల్లో నెలకొంది. ముఖ్యంగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అన్నట్లు పొలిటికల్ బాంబులు ఈ కేసులోనే పేలనున్నాయా? అనే చర్చ నడుస్తోంది.

# సెంట్రల్ లైబ్రరీ విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం.





**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 11:**

జిల్లా కేంద్ర గ్రంధాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న పేద విద్యార్థులకు శ్రీ ధన్ పాల్ లక్ష్మీభాయ్ అండ్ విఠల్ గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా దాదాపు రెండువందల మందికి ఉచిత మధ్యాహ్న భోజనం సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో అని, నిరుద్యోగులు అంత ఏకమై ఆనాడు తెలంగాణ వస్తే తమ కొలువులు మనకు వస్తాయి అని కొట్లాడి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నారని అన్నారు. కానీ గత ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చేయి చూపెట్టి, నిరుద్యోగులను ఉరితాళ్లకు వేలాడాల్సిన పరిస్థితి తీసుకొచ్చింద న్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా ప్రకటించిన యువ డిక్లరేషన్ లో ఉన్న హామీలన్నీ అమలు చేయాలన్నారు. ఏడాదిలోపు 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అన్నారు. ఏడాది పూర్తి కావొస్తుంది వెంటనే రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఉన్న అన్ని ఖాళీలను పూర్తి చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పినట్టుగా నిరుద్యోగ భృతి 4000 వేల హామీని అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరుద్యోగుల తరుపున ఉద్యమం చేపడతాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పేద విద్యార్థులకు తన ట్రస్ట్ ద్వారా సేవలాందించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అని, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న నిరుద్యోగులు ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, భారతదేశం యొక్క భవిష్యత్తు యువత చేతిలో ఉందని, గొప్ప ప్రయోజకులై తల్లితండ్రులకు, ఇందూర్ జిల్లాకి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. ఎల్లప్పుడూ తమ ట్రస్ట్, బిజెపి పార్టీ అండగా ఉంటుందని, యువతలో నిరుద్యోగత తగ్గించడం కోసం తన వంతుగా ఆరు నెలలకు ఒకసారి బిగ్ జాబ్ మేళా నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మెన్ అంత రెడ్డి రాజారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

**2 లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ప్రకటించాలి.**
**నిరుద్యోగ భృతి 4000 వెంటనే అమలు చేయాలి.**
**అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ డిమాండ్.**



# ట్రిపుల్ ఐటీలో ఆత్మహత్యల పై విచారణ జరపాలి.

**విద్యార్థి నాయకులపై దాడి అమానుషం.**
**ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 11:**

బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వం విచారణ జరపాలని అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ డిమాండ్ చేశారు. విద్యార్థిని ఆత్మహత్య పై విచారణకు వెళ్లిన ఎబివిపి విద్యార్థి నాయకులపై పోలీసులు దాడి చేయడాన్ని ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. పోలీసుల, సెక్యూరిటీల చేతిలో తీవ్ర గాయలపలైన ఎం. సాయి కుమార్ ను సోమవారం నిజామాబాదు సివిల్ హాస్పిటల్ లో ఎమ్మెల్యే పరామర్శించారు.

ఈ సందర్భంగా దన్ పాల్ సూర్య నారాయణ మాట్లాడుతూ, బాసర ట్రిపుల్ ఐటీలో పీయూసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆర్మూర్ కు చెందిన స్వాతి ప్రియ హాస్టల్ గదిలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని చనిపోతే, ఆమె ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకోవడానికి వెళ్లిన ఎబివిపి కార్యకర్తలు వెళ్ళడం జరిగిందని అన్నారు. పోలీసులు, సెక్యూరిటీ కలిసి ఎబివిపి కార్యకర్తల పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.

బాసర ట్రిపుల్ ఐటీ ఆత్మహత్యలకు అడ్డాగా మారిన పరిస్థితి ఉందని, వరుస ఆత్మహత్యాల వెనుక ఉన్న కారణాలు నిర్ధారించడానికి విచారణ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఏబీవీపీ కార్యకర్తలపై లాఠీ ఛార్జ్ చేసి గుండాలుగా వ్యవహరించిన పోలీసులను సెక్యూరిటీ సిబ్బంది పైన కఠిన చర్యలు తీసుకోవాలని, దీనికి బాధ్యులైన సీఐ రాకేష్ ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

# కలెక్టరేట్ లో రెవెన్యూ ఉద్యోగుల నిరసన.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, నవంబర్ 11**



వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో కలెక్టర్ సహా తహశీల్దార్ ఇతర అధికారులపై దాడిని ఖండిస్తూ నిజామాబాద్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో రెవెన్యూ ఉద్యోగులు సోమవారం సాయంత్రం నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా కలెక్టర్, తహశీల్దార్, ఇతర ఉద్యోగులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో భాగంగా గ్రామానికి వెళ్లిన అధికారులపై క్రిమినల్స్ తరహాలో మూకుమ్మడిగా దాడి చేయడం శోచనీయమని ఆక్షేపించారు. ఈ దాడికి పాల్పడిన వాళ్లందర్నీ వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేంత వరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులందరు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవడం ద్వారా తమ నిరసనను కొనసాగించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో రెవెన్యూ ఉద్యోగుల పైన దాడులు నిత్యకృత్యంగా మారాయని ఆందోళన వెలిబుచ్చారు. దాడులను అరికడుతూ రెవెన్యూ ఉద్యోగులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం కఠిన చట్టాలు అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిరసన కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కలెక్టర్ సీసీ మహేశ్, ఆయా విభాగాల పర్యవేక్షకులు శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# యమున నదిలో కలుస్తున్న వ్యర్థాలు



**న్యూఢిల్లీ:** యమున నదిలో మునిగితే పుణ్యం రావడం దేవుడెరుగు.. రోగాల బారీన పడే అవకాశం ఉందని నిపుణలు హెచ్చరిస్తున్నారు. ఈ నీటిని చూస్తే హిమనీనాదాల్లోని గడ్డ కంటిన మంచుపలకాలు గుర్తుకువస్తున్నాయా లేదా ఏదైనా భారీ సినిమా కోసం వేసిన స్పెషల్ ఎఫెక్ట్‌లా కనిపిస్తోందా. అయితే మీరు పొరపడినట్లే. నీలి నింగిలో కదలాడుతున్న తెల్లటి మేఘాలు కావు ఇవి. హిమగిరుల్లో కరుగుతున్న మంచుకాదు ఇది. యమునా తీరానా నల్లటి నీటిలో తెల్లగా తేలియాడుతున్న విషపు నురుగులు ఇవి. నమ్మశక్యం కాకున్నా ఇది నిజం. యమునా నదీలో ప్రవహిస్తున్న అత్యంత విషపు నురుగులు ఇవి. పుణ్యనదుల్లో ఒకటైన యమునా జలాలు అత్యంత కలుషితంగా మారాయనడానికి ప్రత్యేక సాక్ష్యాలు ఇవి. పరిశ్రమల నుంచి విడుదలైన వ్యర్థాలు నదిలో కలుస్తుండటంతో విషపు నురుగులు తేలియాడుతున్నాయి. 90 శాతం వ్యర్థ జలాలు, 58 శాతం వ్యర్థాలు యమునా నదిలో కలుస్తున్నాయి. శుద్ధీ చేయని మురుగు నీటిని కూడా యమునలోకే వదిలేస్తున్నారు. మురుగు నీటిలో పాస్ఫేట్, ఆమ్లాలు ఉంటాయి. ఇవే విషపూరిత నురుగుగా ఏర్పడటానికి కారణమవుతుంది. ఈ కారణంగానే కొన్ని రోజులుగా యమునా నదిలో భారీగా నురుగులు వస్తున్నాయి. యమునా నదికి పురాణాల్లోనూ ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఇది హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ గుండా ప్రవహిస్తూ ప్రయాగ వద్ద గంగా నదిలో కలుస్తుంది. గంగా నదికి ఎలాంటి పవిత్రత ఉందో అంతే పవిత్రత, పవనత యమునకు వచ్చాయి. అందుకే గంగా తర్వాత యమునాను పలుకుతారు. అలాంటి పుణ్యనది ఇప్పుడు కాలుష్యానికి అడ్డాగా మారింది. ఒకప్పుడు యమునాలో మునిగితే పుణ్యం వచ్చేది. కానీ ఆ పుణ్యం కోసం మయునాలో మునిగిన వారు అనారోగ్యం పాలవుతున్నారు. ఇప్పటికే వాయు కాలుష్యంతో కకావికలమైన ఢిల్లీవాసులను ఇప్పుడు నీటి కాలుష్యం భయపెడుతోంది. దేశ రాజధాని గుండా ప్రవహించే మయునా నది కాలుష్య కాసారమవుతూ విషాన్ని విరజిమ్ముతోంది. నదిలో కలిసిన రసాయనాల నురుగులుగా తేలుతున్నాయి. నదిలోని నీరు కూడా కనిపించనంత మందంగా రసాయనాల నురుగులు అలుముకున్నాయి. నది మొత్తాన్ని ఆక్రమించేశాయి. ఫ్యాక్టరీల నుంచి మురుగు నీరు, వ్యర్థాలను వదులుతుండటంతో యమునా నదిలో విషపూరితమైన తెల్లటి నురగ ప్రవహిస్తోంది. ఇక కార్తీక మాసం సందర్భంగా ఉత్తర భారతంలో నిర్వహించే ఛత్ పూజలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పూజల్లో భాగంగా గంగా, యమునా నదుల్లో పుణ్య స్నానాలను ఆచరించి సూర్యభగవానుడికి పెద్ద సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహిస్తారు.

# కేంద్ర ప్రభుత్వం జనగణన తోపాటు కులగణన చేయాలి.

## - బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, నవంబర్ 11**



కేంద్రలోని బిజెపి ప్రభుత్వం 2025లో నిర్వహించే జనగణనతో పాటు"సమగ్ర కుల గణన" చేపట్టాలని, జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు అమలు చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ డిమాండ్ చేశారు. బిఎల్ టీయూ కార్యాలయంలో సోమవారం బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా కమిటి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా దండి వెంకట్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న "సమగ్ర కుల గనణ"లో బిసి కులాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిఎల్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్దిరాములు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణనలో బిసి కులాల ప్రజలు తమ తమ కులాల జనాభా లెక్కల వివరాలను ఇంటింటికీ వచ్చు ఎన్యుమరేటర్లకు ఇవ్వాలని కోరారు. ఎస్సీ, ఎస్టీల జనాభా లెక్కలను ఎప్పటికప్పుడు తీయడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న బడ్జెట్ లలో నిధుల కేటాయింపులు జరుగుతున్నాయనన్నారు.

సమగ్ర కుల గనణ జరిగితేనే బిసి కులాల జనాభా లెక్కల వివరాలను బట్టి బిసి కులాల ఆర్థిక, సామాజిక అంతరాలపై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన ఉంటుందని చెప్పారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తే కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా బిసి కులాలు తమ జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్ పి, రాష్ట్ర కమిటి సభ్యులు ఎం.అంజనేయులు, సయ్యద్, గంగా మణి, కామారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు గంగాధర్, శంతా బాయి, బాల్ కిషన్, లక్ష్మి, కిష్టమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీని కమ్మేసిన పొగమంచు



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. గత పది రోజులుగా రాజధాని ప్రాంతంలో కాలుష్యం తీవ్రస్థాయిలో ఉంది. సోమవారం ఉదయం కూడా గాలి నాణ్యత సూచి అధ్వానంగా నమోదైంది. అదేవిధంగా నగరాన్ని పొగమంచు దట్టంగా ఆవహించింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. ఉదయం 9 గంటలకు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 349గా నమోదైంది. రాజధానిలోని కొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచి 400కి (తీవ్రమైన స్థాయి) పైనే నమోదైంది. బవానాలో ఏక్యూఐ 401, జహంగీర్‌పురిలో 412, ఆనంద్ విహార్‌లో 378, అశోక్ విహార్‌లో 379, ద్వారకా సెక్టార్ 8లో 356, ఇందిరా గాంధీ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో 336, ముంద్కా ప్రాంతంలో 379, ద్వారకాలో 379, పంజాబీ బాగ్‌లో 385, ఆర్కే పురంలో 368, రోహిణిలో 383, వజీర్‌పూర్‌లో 391గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో గాలి నాణ్యత సూచీ 140తో మోడరేట్ కేటగిరీలో నమోదైంది. ముంబై మహానగరాన్ని సైతం పొగ మంచు కమ్మేసింది.

# ఉల్లి మరింత ఘాటు కిలో రూ.70 నుంచి రూ.80



న్యూఢిల్లీ: దేశంలో ఉల్లి ఘాటు మరింత పెరిగింది. నిన్న మొన్నటి వరకు హోల్‌సేల్ మార్కెట్లలో రూ.40-60 పలికిన కిలో ఉల్లి ధర.. ఇప్పుడు ఏకంగా రూ.70-80కి చేరింది. దిగుబడి తగ్గడమే ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది. ఆర్థిక రాజధాని ముంబై నగరాల్లో కిలో ఉల్లి ధర రూ.80గా ఉంది. దేశంలోని ఇతర నగరాల్లో కూడా ఉల్లి ధరలు ఇదేవిధంగా కొనసాగుతున్నాయి. ఉల్లితో పాటు ఇతర కూరగాయల ధరలు కూడా ప్రస్తుతం ఆకాశాన్నంటుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు ఇంట్లో వంట వండుకోలేని పరిస్థితి. చాలీచాలని జీతాలకు తోడు పెరుగుతున్న నిత్యావసర ధరలు మరింత భారంగా మారాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పెరగడంతో ఆహారపు అలవాట్లపై ప్రభావం చూపుతున్నాయని చెబుతున్నారు. ఉల్లితోపాటు వెల్లుల్లి ధర కూడా రెట్టింపు కావడంతో కుటుంబ బడ్జెట్‌ను దెబ్బతీస్తున్నదని కొనుగోలుదారులు వాపోతున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని కూరగాయల ధరలను తగ్గేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# క్షత్రియ"లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు.

**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, నవంబర్ 11:**



క్షత్రియ పాఠశాలలో సోమవారం గ్రాండ్ పెరెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని క్షత్రియ విద్యా సంస్థల వైస్ చైర్మన్ అల్జాపూర్ లక్ష్మినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్షత్రియ విద్యాసంస్థల కోశాధికారి అల్జాపూర్ గంగాధర్ మాట్లాడుతూ, ఆధునికత పెరిగిపోతున్న ఈ రోజుల్లో అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలు ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శమని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీ నరసింహస్వామి మాట్లాడుతూ, గ్రాండ్ పేరెంట్స్ ఇంటిలో గ్రంథాలయంలాంటి వారని, గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు ఎలా ఉంటాయో తాతయ్య, నానమ్మ, అమ్మమ్మలు సంప్రదాయిక, ధైవిక మరియు నైతిక విలువలను మనమలు, మనుమరాళ్ళ ఉజ్వల భవిష్యత్తు కోసం వినియోగించాలని అన్నారు. గ్రాండ్ పెరెంట్ లింగమయ్య మాట్లాడుతూ, విదేశీ సంస్కృతి పెరిగిపోతున్న ఈ రోజుల్లో నైతిక విలువలను నేర్పించాల్సిన అవసరం మనపైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో క్షత్రియ విద్యాసంస్థల వైస్ చైర్మన్ అల్జాపూర్ లక్ష్మీనారాయణ, సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ అల్జాపూర్ దేవేందర్, రాజసులోచన, గ్రాండ్ పేరెంట్స్, ప్రీ ప్రైమరీ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# అన్నదాతలకు చుక్కలు చూపిస్తున్న పాలకులు

## ధాన్యం పండించినా కొనుగోళ్లు అంతంతమాత్రమే

## ఏటా చిత్తవుతున్న వరి, పత్తి, సోయా రైతులు



హైదరాబాద్: ఆరుగాలం క ష్టపడి కష్టనష్టాలకోర్చి పంట పండిస్తే చివరిలో అమ్ముకునేందుకు అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం ఏదైనా పంటలు అమ్ముకోవడం దుర్లభంగా మారుతోంది. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఊరూరా ధాన్యం కొనుగోలు కేంద్రాలంటూ ఊదరగొట్టారు. మిల్లర్లకు మద్దతుగానే నిలిచారు. ఇప్పుడు అదే పరిస్తితి ఉంది. మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాల్లా మారాయి. వరి కావచ్చు, పత్తి, సోయా, కంది ఇలా ఏ పంటయినా రైతులు చిత్తవ్వాల్సిందే.
వానాకాలంలో పంటలు బాగా పండి దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో ఈసారి చేసిన అప్పులైనా తీరుతాయని అనుకుంటున్న రైతులకు ఆశాభంగమే ఎదురవుతోంది. ఓ పక్క పంట చేతికొచ్చే సమయంలో అకాలవర్షాలు దెబ్బతీస్తుం టే..మరోపక్క మిల్లర్లు సిండికేట్‌గా మారి మద్దతు ధరకు మంగళం పాడుతున్నారు. మద్దతు ధరతో పాటు ఐదువందల రూపాయలు బోనస్ ఇస్తామని ప్రభుత్వం అంటున్నా రైతుకు మద్దతు దక్కడం లేదు. వరికోతలు ప్రారంభమైన తొలినాళ్ళలో సన్నరకం వడ్లు క్వింటా రూ.2500 నుండి రూ.2600 వరకు ధర పలికింది. కోతలు ముమ్మరంగా జరుగుతుండటం.. వందల ట్రాక్టర్లలో ధాన్యం మిల్లులకు వస్తుండటంతో మిల్లర్లు ఒక్కసారిగా ధరను తగ్గించేశారు. నల్లగొండ జిల్లా,మిర్యాలగూడ ప్రాంతంలోని మిల్లర్లు అంతా సిండికేట్‌గా మారి మిల్లులకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేయకుండా కృత్రిమ కొరత సృష్టిస్తూ మద్దతు ధరను తుంగలో తొక్కుతున్నారు. దీంతో ఆగ్రహించిన అన్నదాతలు రోడ్డెక్కారు. అయినా ప్రభుత్వ అధికారులు, మంత్రులు చర్యలకు దిగలేదు. మంత్రులు మాటలతోనే కాలం వెళ్లబుచ్చు తున్నారు. సన్నరకం వడ్లు మిల్లులకు ఇబ్బడిముబ్బడిగా వస్తుండటాన్ని ఆసరాగా తీసుకున్న మిల్లర్లు ధరను పడేశారు. ఇప్పుడు క్వింటా ధర కేవలం రూ.2100 నుండి రూ.2200 రూ పాయల వరకే పలుకుతోంది. అన్నదాతలు తప్పనిసరి స్థి తుల్లో వచ్చినకాడికి చాలు అన్నట్లుగా అమ్ముకుంటున్నారు.

# న్యాయవాది మృతికి బార్ అసోసియేషన్ సంతాపం.




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 11**

నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది తారచండ్ చౌదరి మృతి చెందడంతో నిజామాబాద్ బార్ అసోసియేషన్ సోమవారం మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అధ్యక్షతన అత్యవసరంగా సమావేశమై మౌనం పాటించి, సంతాపాన్ని ప్రకటించారు. జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ, ఆయన మృతి న్యాయవాద సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన మృతికి సంతాప సూచనగా సోమవారం విధులకు దూరంగా ఉండలని తీర్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, పిండం రాజు, న్యాయవాదులు దొంపాల్ సురేష్, జయప్రకాష్ లోహియా, అరెటీ నారాయణ, మనిక్ రాజ్ బాలాజీ, శ్రీమాన్, యూనిస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద అంటువ్యాధి “న్యుమోనియా”.

- అధునాతన వైద్యంతో అరికట్టవచ్చు.
- మెడికవర్ ఆసుపత్రి పల్మనాలజిస్ట్ డాక్టర్ ప్రశాంత్.
- మెడికవర్ ఆసుపత్రిలో న్యుమోనియా వ్యాధి పై అవగాహన కార్యక్రమం.




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 11:**

ప్రపంచంలోనే అతిపెద్ద అంటువ్యాధి “న్యుమోనియా” అని, పిల్లలు, వృద్ధుల్లో బలహీనమైన రోగ నిరోధక శక్తి ఉంటే ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందని మెడికవర్ ఆసుపత్రి పల్మనాలజిస్ట్ డాక్టర్ ప్రశాంత్ అన్నారు. సరైన సమయంలో గుర్తిస్తే, అధునాతన వైద్య చికిత్సలతో “న్యుమోనియా వ్యాధి అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ న్యుమోనియా దినోత్సవం సందర్భంగా సోమవారం మెడికవర్ ఆసుపత్రిలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పల్మనాలజిస్ట్ డాక్టర్ ప్రశాంత్ మాట్లాడారు. ప్రతి సంవత్సరం కొత్త థీమ్ తో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు.

**న్యుమోనియా వచ్చే ప్రమాదం ఎవరికి ఉంది.**

2 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు, 65 సంవత్సరాలు పైబడిన వారు, ఆసుపత్రిలో చేరిన రోగులు, మరి ముఖ్యంగా ఎక్కువ కాలం ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో వెంటిలేటర్ పై ఉన్నట్లయితే
ఆస్తమా, దీర్ఘకాలిక అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (COPD), గుండె వ్యాధులు వంటి దీర్ఘకాలిక రోగులు, ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్న వారు, ధూమపానం అలవాటు ఉన్న వ్యక్తులు,
హెచ్ ఐవి/ఎయిడ్స్, క్యాన్సర్ లేదా అవయవ మార్పిడి వంటి కారణంగా బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ ఉన్నవారు ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఉందన్నారు.
న్యుమోనియా అనేది బాక్టీరియా, వైరస్‌లు లేదా ఫంగల్ ఇన్‌ఫెక్షన్ల కారణంగా ఏర్పడే ఒక ఇన్ఫ్లమేటరీ రెస్పిరేటరీ వ్యాధని, ఇది ఊపిరితిత్తుల గాలి సంచులలో ద్రవం లేదా చీము చేరడం వల్ల శ్వాస తీసుకోవడం కష్టమవుతుందని అన్నారు. ఇది ఒక అంటు వ్యాధి అని, బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్న వ్యక్తికి, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులలో ప్రాణాంతకం కావచ్చు అన్నారు. న్యుమోనియా వైద్య చికిత్సల ద్వారా నివారించ వచ్చని తెలిపారు. చికిత్స అందుబాటులో ఉన్నప్పటికీ, గత సంవత్సరాల్లో న్యుమోనియా, ఇతర శ్వాసకోశ అంటువ్యాధుల కారణంగా మరణాల సంఖ్య బాగా పెరిగిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా న్యుమోనియా కారణంగా పెద్దలు మరియు చిన్నపిల్లలు కొన్ని లక్షల మంది ప్రాణాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు.

**వ్యాధి లక్షణాలు:**

ఈ వ్యాధికి గురైన వారు దగ్గు, రక్తంతో కూడిన కఫం , చలి జ్వరం, శ్వాస కోశాల్లో నొప్పి, ఛాతీ భాగంలో నొప్పి, తలనొప్పి, ఆక్సిజన్ స్థాయిల్లో హెచ్చుతగ్గులు వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. కొందరిలో వికారం,
వాంతులు లేదా విరేచనాలు కలుగుతాయని అన్నారు. న్యుమోనియా అంటు వ్యాధి కాబట్టి వ్యాధి సోకిన వ్యక్తి దగ్గడం, తుమ్మడం వల్ల క్రిములు మనం పీల్చే గాలిలోకి వ్యాప్తి చెందుతాయని అని వివరించారు. ఈ సమావేశం లో డిఎంఎస్ డాక్టర్ యజ్ఞ, ఆసుపత్రి హెడ్ స్వామి, మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి.

## - పిడిఎస్ యూ డిమాండ్.




**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, నవంబర్ 11:**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకుపెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని పిడిఎస్ యూ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివకుమార్, రాజేష్, నాయకులు సృజన్, రాజేశ్వర్, బన్నీ, కార్తీక్, అక్షయ విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన అడ్డుకుంటే సహించం.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్.




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 11:**

బీసీ కుల గణనను అడ్డుకుంటే సహించం అని, కులగణన కోసం వస్తున్న ఎన్యుమరేటర్లకు, అధికారులకు ప్రజలు సహకరించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ కోరారు. నగరంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణనకు ముందడుగు వేయగా, కొంత మంది అగ్రవర్ణ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, అటువంటి వారిని రోడ్డుపై నిలదీస్తామని హెచ్చరించారు. అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నవారిని చరిత్ర క్షమించదని అన్నారు. మనమెంతో మనకు అంత రిజర్వేషన్లు దక్కాలన్నా, భవిష్యత్ తరాలకు న్యాయం జరగాలన్నా బీసీ కులగణన జరగాల్సిందేనని సుధాకర్ పేర్కొన్నారు. సమావేశంలో బుస్సా ఆంజనేయులు, కరిపె రవీందర్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, చంద్రకాంత్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 11**



: భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరం (కలెక్టరేట్)లో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఇతర జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశానికి అందించిన సేవలను వక్తలు గుర్తు చేసుకున్నారు. దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. 11 ఏళ్లు విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అబుల్ కలాం ఆజాద్ అని కీర్తించారు. ఆయన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం నవంబర్ 11వ తేదీన ప్రభుత్వం జాతీయ విద్యా దినోత్సవం నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి నాగూరావు, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్కార్ విజయానంద్ కు పురస్కారం.




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 11:**

జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ అలుమ్ని క్లబ్ ఆద్వర్యంలో ఆదివారం రాత్రి హైదరాబాద్ లో నిర్వహించిన జోన్ కాన్ఫరెన్స్ లో నిజామాబాదుకు చెందిన జిల్కార్ విజయానంద్ కు జోన్ ఉత్తమ సభ్యుడిగా పురస్కారం దక్కింది.2024లో నిర్వహించిన సేవా కార్యక్రమాలతో పాటు జోన్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గానూ జోన్ చైర్మన్ జి. వి. ఎన్.రాజు, జెసిఐ జాతీయ ప్రతినిధులు సునీల్ కుమార్ రుమాళ్ళ, వినయ్ మెహతా, మనోజ్ టక్కర్ విజయానంద్ కు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ అధికారులు నవీన్ చవల, డీవీఎస్పీ గుప్త, రాజేశ్వర్, శీతల్, జేసీఐ ఇందూర్ పూర్వాధ్యక్షులు పద్మశ్రీనివాస్, జిల్కర్ లావణ్య పాల్గొన్నారు.

# సమగ్ర విద్యా విధాన రూపకర్త అబుల్ కలామ్ ఆజాద్.

## - సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్.నర్సయ్య.

**వేగుచుక్క న్యూస్, సిరికొండ, నవంబర్ 11:**



విద్యా అనేది రహస్యంగా దాచిన ధనం అని, సకల భోగాలకు విద్యే ప్రధానమని నమ్మి భారత దేశ సమగ్ర విద్యా విధానానికి రూపకల్పన చేసిన దార్శనికుడు అబుల్ కలామ్ ఆజాద్ అని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్.నర్సయ్య అన్నారు. స్వాతంత్ర సమర యోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారత రత్న, విద్యా వేత్త, సాహితీ వేత్త మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 136వ జయంతిని సోమవారం సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించారు. మొదటగా పాఠశాల చైర్మన్ నర్సయ్య మాట్లాడుతూ, స్వాతంత్ర సమరంలో సహాయ నిరాకరణ ఉద్యమాన్ని సమర్థించి, భారత జాతీయ కాంగ్రెస్ లో చేరి ఖిలాఫత్ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలు జీవితం గడిపిన గొప్ప దార్శనికుడు ఆజాద్ అని అన్నారు. స్వాతంత్ర భారత అభివృద్ధికి ఉజ్వలమైన విద్యా సంస్కరణలను చేపట్టి సమాజ స్థితి గతులను నిర్దేశించేది కేవలం విద్య మాత్రమే అని నమ్మి, ఆ ప్రయత్నంలో కీలక అంశాలపై అవగాహన కలిగిన ప్రధాన పీఠిక అబ్దుల్ కలామ్ ఆజాద్ శకం అని తెలిపారు. నేటి యువత ఆజాద్ లాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఓ అద్భుతమైన మైలు రాయిని చేరేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.